తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
15 నవంబర్ 2026
Follow :

కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాలు
తలపై పెట్టుకుని మోసిన మంత్రి వాకిటి శ్రీహరి



అమరచింత, నవంబర్ 14 (జనంసాక్షి): శనివారం కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమరచింత పద్మశాలీలు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కొనసాగుతున్న కురుమూర్తి స్వామి మార్కండేయ దేవాలయం నుండి భాజా భజంతులతోన కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాలను భక్తులతో ఊరేగింపుగా శనివారం రోజు రాష్ట్ర మంత్రివర్యులు పశుసంవర్ధక పాడి పరిశ్రమ క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాలను ఆయన తలపై పెట్టుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. స్వామి వారి వస్త్రాలను మోయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి టీజీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్ మున్సిపల్ చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ్ పట్టణ అధ్యక్షుడు రవికాంత్ రవి యాదవ్ వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ కౌన్సిలర్లు వనిత ప్రకాశం ఎరుకల రాములు లక్ష్మీ వెంకటేష్ తిరుమలేష్ ఏం.రాజు పారి పల్లి ఉషన్న ఆయా గ్రామాల నాయకులు సర్పంచులు ఉపసర్పంచ్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌లో
పాల్గొన్న పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక




నారాయణపేట నవంబర్ 14(జనంసాక్షి): హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో శనివారం నారాయణ పేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు భారత్ సమ్మిట్ తో రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

రేషన్ బియ్యం పంపిణీలో
బినామీల పెత్తనం



- ఇద్దరు డీలర్ల పరిధిలో మాజీ ప్రజాప్రతినిధి జోక్యంపై ఆరోపణలు..
- రేషన్ దుకాణంలో రెవెన్యూ అధికారుల తనిఖీలు

గోపాలపేట, నవంబర్ 14(జనంసాక్షి):
పేదలకు అందాల్సిన ప్రభుత్వ రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయా? నిబంధనలకు విరుద్ధంగా బినామీ వ్యక్తుల ప్రమేయంతో రేషన్ బియ్యం పంపిణీ సాగుతోందా? అనే ప్రశ్నలు గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.



గ్రామంలోని ఇద్దరు రేషన్ డీలర్ల పరిధిలో మాజీ ఎంపీటీసీ భర్త, మాజీ సింగిల్ విండో సభ్యుడు కర్ణేక రాములు జోక్యం చేసుకుంటూ బియ్యం పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి.
ప్రభుత్వం పేద ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యం పంపిణీ బాధ్యత సంబంధిత డీలర్లదే అయినప్పటికీ, ఇతర వ్యక్తులు జోక్యం చేసుకోవడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు రేషన్ డీలర్ల పరిధిలో ఒకే వ్యక్తి బియ్యం పంపిణీ వ్యవహారంలో ఎలా జోక్యం చేసుకుంటున్నారనే అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై గతంలో గ్రామస్తులు, నిరుద్యోగులు ఆర్డీవోకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రేషన్ దుకాణంలో అధికారుల తనిఖీలు...
ఈ నేపథ్యంలో శనివారం ఉదయం సంబంధిత రెండు రేషన్ దుకాణాల్లో బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణేక రాములు బియ్యం పంపిణీ చేస్తున్న సమయంలో రెవెన్యూ అధికారులు తనిఖీలు చేపట్టారు. రేషన్ దుకాణాన్ని పరిశీలించి, బియ్యం తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును ఫొటోలు, వీడియోల రూపంలో రికార్డు చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని జీపీఓ సురేష్ వెల్లడించారు.

విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి!
ఇద్దరు రేషన్ డీలర్ల పరిధిలో జరుగుతున్న బియ్యం పంపిణీ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. రేషన్ దుకాణాల రికార్డులు, ఈ-పాస్ లావాదేవీలు, స్టాక్ వివరాలు, పంపిణీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు బియ్యం పంపిణీ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతోంది? బినామీ ప్రమేయం ఉందనే ఆరోపణల్లో వాస్తవమెంత? సంబంధిత డీలర్ల పాత్ర ఏమిటి? అనే అంశాలపై అధికారుల విచారణలో స్పష్టత రావాల్సి ఉంది.

ప్రభుత్వ భూమి సూచిక బోర్డు రాత్రికి రాత్రే మాయం!
మళ్లీ ఏర్పాటు చేసిన బోర్డును తొలగించిన గుర్తుతెలియని వ్యక్తులు.. ప్రభుత్వ భూమి పరిరక్షణపై అనుమానాలు



బాలానగర్, నవంబర్ 14 (జనంసాక్షి):
బాలానగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించిన సూచిక బోర్డు మరోసారి మాయమైంది. ప్రభుత్వ భూమిని పరిరక్షించాలనే ఉద్దేశంతో రెవెన్యూ అధికారులు ఇటీవలే కొత్తగా ఏర్పాటు చేసిన సూచిక బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే తొలగించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సర్వే నంబర్ 209లో మొత్తం ఎకరా 6 గుంటల ప్రభుత్వ భూమి ఉండగా, ఆ భూమిని గుర్తిస్తూ అధికారులు గతంలో సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే కొంతకాలం క్రితం ఆ బోర్డు తొలగిపోవడంతో రెవెన్యూ అధికారులు మరోసారి అదే స్థలంలో కొత్త బోర్డును ఏర్పాటు చేశారు. కానీ కొత్తగా ఏర్పాటు చేసిన బోర్డు కూడా రాత్రికి రాత్రే మాయమవడం పలు అనుమానాలకు తావిస్తోంది.



ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, సూచిక బోర్డులనే తొలగించడం వెనుక ఎవరున్నారు? ఎందుకు తొలగిస్తున్నారు? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ భూమిపై ఎలాంటి అక్రమ ఆక్రమణలకు అవకాశం లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పదేపదే సూచిక బోర్డులు మాయమవుతున్న ఘటనపై రెవెన్యూ అధికారులు విచారణ జరిపి బాధ్యులను గుర్తించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించడంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని కోరుతున్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- ధాన్యాన్ని తూకం వేసి ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కొడిపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి):
కొడిపల్లి మండల పరిధిలోని, బుజరంపేట్, గ్రామంలో మహిళ సంఘం భవనం ను వడ్ల కొనుగోలు కేంద్రంను కూకట్లపల్లి, బుజరంపేట్ గ్రామలలో శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వడ్ల కొనుగోలు కేంద్రాలను మరియు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ వడ్ల కొనుగోలు కేంద్రాలు సత్వినియోగం చేసుకోవాలని అన్నారు. పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం చే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని ప్రైవేట్ దళారులకు విక్రయించి నష్టపోకూడదని రైతులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామా గౌడ్, కుకుట్లపల్లి సర్పంచ్ కుమార్, కొడిపల్లి బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సందీప్ కుమార్, బుజరంపేట సర్పంచ్ శ్రీనివాస్,నగ్సానిపల్లి సర్పంచ్ ఎల్లం, ఉప సర్పంచ్ లు గోపాల్ , అనిల్, రామాంజనేయులు, బి ఆర్ ఎస్ నాయకులు దుర్గారెడ్డి, అమర్సింగ్,శ్యాంసుందర్, కాంత రావు, రాజు, ఐకెపి ఎపిఎం సంగీత, రైతులు పాల్గొన్నారు.

నెహ్రూ వేసిన అభివృద్ధి విత్తనాలే నేడు మహావృక్షాలుగా మారాయి

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- సంగారెడ్డిలో ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

సంగారెడ్డి, నవంబర్ 14 (జనంసాక్షి): స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానాయకుడు తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొనియాడారు శనివారం. నెహ్రూ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ జంక్షన్ వద్ద నెహ్రూ విగ్రహానికి జగ్గారెడ్డి, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దేశ తొలి ప్రధానిగా నెహ్రూ బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆహార కొరత, పారిశ్రామిక వెనుకబాటుతనం, మౌలిక సదుపాయాల లేమి వంటి అనేక సమస్యలు ఉన్నాయని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, సాగునీటి రంగాలకు ప్రాధాన్యతనిస్తూ దేశ అభివృద్ధికి పటిష్టమైన పునాదులు వేశారని అన్నారు. నాగార్జునసాగర్ వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఐఐటీలు, ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు విశేష కృషిచేశారని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియకు పటిష్టమైన పునాదులు వేశారని తెలిపారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ శాసన, న్యాయ వ్యవస్థల బలోపేతానికి కృషి చేశారని, బలహీన వర్గాలకు అండగా నిలిచే పాలన అందించారని కొనియాడారు. నెహ్రూ తర్వాత ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు ప్రధానమంత్రులుగా దేశాభివృద్ధికి విశేష సేవలందించారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. సోనియాగాంధీకి రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ పదవిని స్వీకరించకుండా దేశసేవకే ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. నెహ్రూ–గాంధీ కుటుంబం దేశం కోసం చేసిన త్యాగాలు, బలిదానాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. సంగారెడ్డి, మెదక్ ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధిలో నెహ్రూ–గాంధీ కుటుంబం పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఓడీఎఫ్, బీఈఎల్, బీడీఎల్ వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమలు ఏర్పాటై వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాయని తెలిపారు. సింగూరు, మంజీర ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీటి సౌకర్యాలు అందాయని వివరించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు దేశ అభివృద్ధి కోసం నాడు నాటిన విత్తనాలే నేడు మహావృక్షాలుగా ఎదిగి ప్రజలకు నీడనిస్తూ ఫలాలను అందిస్తున్నాయని జగ్గారెడ్డి అభివర్ణించారు. ఆనాడు చేపట్టిన పరిశ్రమలు, ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు.



దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన నెహ్రూ–గాంధీ కుటుంబం సేవలు, త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

నెహ్రూ ఆశయాలను కొనసాగిస్తూ దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

వడ్లూరు కాలభైరవ స్వామి ప్రతిష్ట మహోత్సవానికి హరీష్ రావుకు ఆహ్వానం


- ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేత



బెజ్జంకి, నవంబర్ 14 (జనంసాక్షి): మండలంలోని వడ్లూరు గ్రామంలో శ్రీ స్వయంభు కాలభైరవ అధిష్ఠాన ప్రత్యంగిరా దేవి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ కాలభైరవ స్వామి ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ శనివారం మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు ఆలయ కమిటీ నిర్వాహకులు,పలువురు నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు హరీష్ రావును సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తన్నీరు గౌతమ్ రావు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, శ్రీనివాస గుప్త,బోయినపల్లి శ్రీనివాసరావు, దీటి బాల నర్సు,యాదవ సంఘం మండల అధ్యక్షులు నలువాల స్వామి యాదవ్,యాదవ యువజన సంఘం అధ్యక్షులు కల్లూరి అజయ్ యాదవ్,అన్నాడి రామచంద్రం,గాండ్ల శ్రీనివాస్,పిడిశెట్టి సంపత్,గొల్లపల్లి ఎల్లయ్య,అర్చకులు నాగ సాయి శర్మ,పాంచాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ జయంతి వేడుకలు

కోహెడ, నవంబర్ 14 (జనంసాక్షి): భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి, వారికి పిల్లలపై ఉన్న ప్రేమ, అనురాగాలను గుర్తు చేసుకుంటూ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.




అనంతరం సర్పంచ్ పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు నేటి బాలలే రేపటి పౌరులు, నాయకులు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు ఉపాధ్యాయులు, ఇంజనీర్లు అని అన్నారు. ప్రతి ఒక్కరూ చిన్నప్పటినుంచే మంచి క్రమశిక్షణ విద్య, సంస్కారం, సేవా భావం అలవర్చుకోవాలని సర్పంచ్ సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, మంచి ఆరోగ్యం,సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్ల తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు చిట్యాల సంపత్, గజ్జేల పద్మ–బాల్‌రెడ్డి, బండి సాత్విక, జాగిరి లక్ష్మీనారాయణ,బస్వరాజ్ జ్యోతి,కార్యదర్శి స్వరూప, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బాల్ మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మయ్య, అంగన్వాడీ టీచర్స్, వివోఏలు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘ అధ్యక్షులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,మహిళలు, యువకులు, బాల బాలికలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆధునిక భారత నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ

జడ్చర్ల, నవంబర్ 14 (జనంసాక్షి): భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాత అని కాంగ్రెస్ నేతలు కొనియాడారు. శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నెహ్రూ జయంతి వేడుకల్లో నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తొలి ప్రధానిగా నెహ్రూ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.



ప్రజాస్వామ్య, లౌకిక విలువలను బలోపేతం చేశారని పేర్కొన్నారు. ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం చిన్నారుల పట్ల నెహ్రూకున్న ప్రేమకు నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, బుర్ల వెంకటయ్య, బుక్క వెంకటేష్, మాలిక్ షకీర్, రాజేందర్ గౌడ్, గోపాల్ యాదవ్, టౌన్ అధ్యక్షులు వంశీ చారి, డీసీసీ ఉపాధ్యక్షులు మినజోద్దీన్, బెన్నీ, టౌన్ ఉపాధ్యక్షులు తుంగ రఘు, నజీర్, మహిళా నేతలు లక్ష్మమ్మ, సుగుణమ్మ, సంధ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనంసాక్షి కథనానికి స్పందన..

మిగతా గ్రామాల్లోనూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం!

- రైతుల ఇబ్బందులపై అధికారుల స్పందన..
- దళారులను నమ్మి మోసపోవద్దు..
- ప్రభుత్వ మద్దతు ధరనే పొందాలి
- సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి



చిలప్‌చేడ్, నవంబర్ 14 (జనంసాక్షి): మండలంలోని కొన్ని గ్రామాలకే పరిమితమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలపై 'జనంసాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రైతుల ఇబ్బందులను గుర్తించి మిగతా గ్రామాల్లోనూ ఎట్టకేలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దీంతో ఆయా గ్రామాల రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.



మండలంలోని ఆరు గ్రామాల్లో అక్టోబర్ 31న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వీటిలో మూడు పీఏసీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో, మరో మూడు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అయితే మిగతా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై 'జనంసాక్షి' పత్రికలో కథనం ప్రచురించడంతో స్పందించిన సొసైటీ చైర్మన్, మండల అధికారులు మిగతా గ్రామాల్లోనూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు వర్తించే బోనస్‌ను పొందేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కష్టానికి తగిన గిట్టుబాటు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, గ్రామ సర్పంచులు యశోద, భిక్షపతి, వీణ, ప్రవీణ్ రెడ్డి, రాములు, సొసైటీ సీఈఓ దత్తు, ఉపసర్పంచులు గోపాల్, విష్ణువర్ధన్ రెడ్డి, మండల నాయకులు అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంఘు గౌడ్, పరశురాం రెడ్డి, ఎం.సి. విఠల్, శ్రీకాంత్ రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఖిల్లాలో ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

ఖిల్లా ఘనపురం, నవంబర్ 14(జనంసాక్షి): మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్తగొళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు, స్వాతంత్ర్యం అనంతరం దేశ అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు చిరస్మరణీయమని అన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణంలో నెహ్రూ పాత్ర ఎంతో



కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షుడు క్యామ రాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గౌస్ పాషా, వెంకటంపల్లి సర్పంచ్ రామాంజనేయులు, రోడ్డుమీది తండా సర్పంచ్ దేవుజ నాయక్, కమలోద్దీన్‌పూర్ సర్పంచ్ గోపాల్ యాదవ్, వార్డు సభ్యులు లింగస్వామి, బెస్త నారాయణ, వెంకటరెడ్డి, క్యామ శ్రీరాములు, ఆంజనేయులు ముదిరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి దశమ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



చిన్నశంకరంపేట, నవంబర్ 14 (జనంసాక్షి): మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ దశమ వార్షికోత్సవాన్ని శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, స్వామివారి మూలవిరాట్‌కు పంచామృత అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12:30 గంటలకు నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం పొందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు.

ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



మక్తల్, నవంబర్ 14 (జనంసాక్షి): మక్తల్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆల్మూరి రవికుమార్ ఆధ్వర్యంలో మార్కెట్ ఆవరణలోని నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో నెహ్రూ కృషి మరువలేనిదని, విద్య, శాస్త్ర సాంకేతిక, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఆయన పునాదులు వేశారని కొనియాడారు. బాలలపై ఆయనకున్న ప్రేమకు గుర్తుగా జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ డే సందర్భంగా చిన్నారులతో సర్పంచ్ సమావేశం

- పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి: సర్పంచ్ దేవ్ సింగ్



కొల్చారం, నవంబర్ 14 (జనంసాక్షి): పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నాయిని జలాల్‌పూర్ గ్రామంలో సర్పంచ్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో చిన్నారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ సేవలను స్మరించుకుంటూ బాలలకు శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి మౌనిక మాట్లాడుతూ.. బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం, గుడ్లు, భోజనం నాణ్యతతో అందించాలని సిబ్బందికి సూచించారు. కొందరు మహిళలు ఆహార నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేయగా, స్పందించిన సర్పంచ్ చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయిని వెంకట నరసింహులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నేడు సుల్తాన్‌పూర్ జేఎన్టీయూహెచ్‌లో మెగా జాబ్ మేళా

- నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





చౌటకూర్, నవంబర్ 14 (జనంసాక్షి): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే సంకల్పంతో ఆందోల్ నియోజకవర్గంలో నేడు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం చౌటకూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూహెచ్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. ఈ జాబ్ మేళా ద్వారా ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఉపాధి కల్పించడంతో పాటు, స్థానికంగా నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు ఈ కార్యక్రమం దోహదపడనుంది.పదో తరగతి నుంచి పైచదువుల వరకు అవకాశం ఈ మెగా జాబ్ మేళాలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల నుంచి ఉన్నత విద్య అభ్యసించిన వారి వరకు అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొనవచ్చు. ముఖ్యంగా చదువు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న నిరుద్యోగ యువతకు ఇది మంచి అవకాశంగా నిలవనుంది. వివిధ ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థల్లో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు నేరుగా జాబ్ మేళాకు హాజరై తమ అర్హతలను నమోదు చేసుకోవచ్చు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.19,288 వేతనం చెల్లించనున్నారు. ఉద్యోగ విధులు హైదరాబాద్‌లోని కొంగర కలాన్, కేకే పార్క్ ప్రాంతంలో నిర్వహించాల్సి ఉంటుంది. రొటేషనల్ షిఫ్ట్ విధానంలో పని చేయాల్సి ఉండగా, వారానికి ఒకరోజు సెలవు కల్పించనున్నారు. ఉద్యోగులకు ఉచిత భోజనంతో పాటు ఉచిత రవాణా సదుపాయం కూడా అందించనున్నారు. వేతనంతో పాటు ఈ అదనపు సౌకర్యాలు ఉండటంతో ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు మంచి అవకాశం లభించనుంది.జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బ్యాంక్ పాస్‌బుక్, విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ తో జిరాక్స్ ధ్రువపత్రాలను తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. అవసరమైన అన్ని పత్రాలతో ఉదయం 10 గంటలకు సుల్తాన్‌పూర్ జేఎన్టీయూహెచ్ కళాశాల ప్రాంగణానికి చేరుకోవాలని కోరారు.

యువతకు మంత్రి ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలు...

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగం సాధించాలనే పట్టుదల, అర్హత కలిగిన యువతకు ఇలాంటి కార్యక్రమాలు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల యువతతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు రాధిక,9059618521 నవీన్, 9398946830, మూర్తి 7842461759.

బాలల అభిప్రాయాలకు గ్రామాభివృద్ధిలో పెద్దపీట

- కందిలో బాలల ప్రత్యేక గ్రామసభలు



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 14 (జనంసాక్షి): బాలల అభిప్రాయాలకు గ్రామాభివృద్ధిలో ప్రాధాన్యతనిస్తామని కంది మండల పంచాయతీ అధికారి మహేందర్ రెడ్డి, సర్పంచ్ రేఖ వెంకటరెడ్డి తెలిపారు.

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కంది గ్రామపంచాయతీలో ప్రత్యేక బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించడంతో పాటు మెరుగైన విద్య, వైద్యం, పౌష్టికాహారం, సురక్షిత వాతావరణం కల్పించేందుకు కృషిచేయాలని కోరారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.



గ్రామసభలో బాలలు విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, తాగునీరు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఆటస్థలాలు, భద్రత తదితర సమస్యలను ప్రస్తావించారు. వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట రాజయ్య, విద్యుత్ శాఖ ఏఈ ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలబాలికలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయ నిధి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ, నవంబర్ 14 (జనంసాక్షి): ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు వెల్దండ మండల కేంద్రానికి చెందిన చిమ్ముల తిరుపతిరెడ్డి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60వేల రూపాయలు చెక్కును బాధితునికి కల్వకుర్తిలో ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కోసం అత్యవసర పరిస్థితులలో చికిత్స పొందుతున్న వారికి ఈ నిధి భరోసాగా నిలుస్తుంది అన్నారు .

ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ బండోనిపల్లి సర్పంచ్ ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ సింగల్ విండో వైస్ చైర్మన్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తోటబడి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కేటిదొడ్డి, నవంబర్ 14 (జనంసాక్షి): తోటబడి పాఠశాల యాజమాన్యం టి.పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం జరుపుకుంటామని పురుషోత్తం రెడ్డి తెలిపారు. చిన్నారులలోని ప్రతిభను ప్రోత్సహించి, వారి కలలను సాకారం చేసుకునేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సర్పంచ్ శ్రీనివాసులు కృషి



వెల్దండ, నవంబర్ 14 (జనంసాక్షి): చేర్కూర్ గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామానికి మంజూరైన 27 నూతన పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను అర్హులైన లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వితంతువులు, ఇతర అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండలు, గొడుగు యాదయ్య, కేశమోని జంగయ్య, బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి

సైక్లింగ్ పోటీలకు ఖిల్లా కేజీబీవీ విద్యార్థినుల ఎంపిక



ఖిల్లా ఘనపురం, నవంబర్ 14 (జనంసాక్షి): ఈ నెల 4వ తేదీన మక్తల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో ఖిల్లా ఘనపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ఇంగ్లీష్ మీడియం విద్యార్థినులు పాల్గొని ప్రతిభ కనబరిచారు.

ఈ పోటీల్లో తొమ్మిదో తరగతికి చెందిన కీర్తి సబ్ జూనియర్ విభాగంలో తృతీయ స్థానం సాధించగా, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న జి.రక్షిత జూనియర్ విభాగంలో ఐదో స్థానం సాధించింది.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థినులు జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో విద్యార్థినులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోనున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్.ఓ. లలిత, ఇన్‌ఛార్జ్ నాహిద్ మేడం, పీఈటీ చిట్టి, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థినులు అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో కూడా విద్యార్థినులు విజయాలు సాధించి పాఠశాలకు, వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

అమీన్‌పూర్, బీరంగూడ సమస్యలపై బీజేపీ గళం

- బీరంగూడ అభివృద్ధికి శాశ్వత ప్రణాళిక రూపొందించాలి
- శంభునికుంటను మురుగు కోరల నుంచి కాపాడండి
- ప్రజా సమస్యల పరిష్కారానికి డిప్యూటీ కమిషనర్‌కు వినతి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అదెల్లి రవీందర్



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 14(జనంసాక్షి): అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అదెల్లి రవీందర్ కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ లలితా శ్రావణిని బీజేపీ నాయకుల బృందంతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయా ప్రాంతాల్లోని సమస్యలను వివరిస్తూ వినతిపత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ... బీరంగూడ ప్రధాన రహదారిపై నిత్యం తీవ్ర రద్దీ ఏర్పడుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే రహదారిని విస్తరించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. శంభునికుంటలోకి మురుగునీరు చేరకుండా మురుగు కాలువలను మళ్లించి చెరువును శుద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. బీరంగూడ హనుమాన్ దేవాలయం చుట్టూ మురుగు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత ప్రణాళిక రూపొందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. హెచ్‌ఎంటీ కాలనీతో పాటు పరిసర కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను కూడా పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కౌన్సిలర్ ఎర్ర రమేష్, నాయకులు ఆగారెడ్డి, కొత్తపల్లి రమేష్, శ్రవణ్, శ్రీనివాస్, మహేష్, లక్ష్మయ్య, రఘు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువుల

రాయితీ అభినందనీయం.. కరువు సాయం వెంటనే అందించాలి!

- నవంబర్ నెలాఖరులోగా రైతు భరోసా, కరువు సహాయం జమ చేయాలి
- బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నారాయణ చంద్రారెడ్డి డిమాండ్



ఉప్పునుంతల (జనంసాక్షి): దేశ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2026-27 రబీ సీజన్‌కు రూ.62,370 కోట్ల భారీ ఎరువుల రాయితీ ప్రకటించడం అభినందనీయమని బీజేపీ కిసాన్ మోర్చా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నారాయణ చంద్రారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిసరుకుల ధరలు పెరిగినప్పటికీ ఆ భారాన్ని రైతులపై పడకుండా కేంద్ర ప్రభుత్వమే సబ్సిడీ భరించడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో 50 కిలోల డీఏపీ బస్తా రూ.1,350కు, 45 కిలోల యూరియా బస్తా రూ.242కే రైతులకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. తెలంగాణలోని రైతులందరూ ఈ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే ఎరువుల పంపిణీలో దళారులు అక్రమాలకు పాల్పడుతూ, ఎరువులను పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. కొందరు ఎరువుల దుకాణదారులతో కుమ్మక్కై కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని విమర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎరువుల దుకాణాలపై నిరంతరం నిఘా ఉంచాలని, ఎరువుల ధరలను దుకాణాల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నందున జిల్లాలోని ప్రతి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, ఎకరాకు రూ.30 వేల చొప్పున కరువు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని కోరారు.

గత ఏడాదే తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. పంటల బీమా పథకం అమలులో ఉండి ఉంటే నష్టపోయిన రైతులకు ఎంతో ప్రయోజనం కలిగేదని అన్నారు. రైతులకు జరిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి తక్షణమే ఎకరాకు రూ.30 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, కరువు సహాయ నిధులను ఈ నవంబర్ నెలాఖరులోగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాస్తారోకోలు నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఏల సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బాలల సర్వతోముఖాభివృద్ధికి బాలోత్సవాలు దోహదం

బాలోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి, నవంబర్ 14 (జనంసాక్షి): విద్యార్థుల్లో చదువుతో పాటు సామాజిక విలువలు, విజ్ఞానం, దేశభక్తి, సంస్కారం పెంపొందించేందుకు బాలోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు.కల్వకుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్యం గారితో కలిసి బాలమిత్ర బాలోత్సవం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా చిన్ననాటి నుంచే సామాజిక స్పృహ,మానవీయ విలువలు, విజ్ఞాన విషయాల పట్ల ఆసక్తి,జిజ్ఞాసను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ లక్ష్యంతో బాలమిత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలోత్సవ కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ప్రతిభను వెలికితీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. బాలల భవిష్యత్తుకు బాటలు వేసే ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాము నాయక్ నాయకులు నాగులు నాయక్, స్కైలాబ్, నరేష్, శ్రీను, కిషోర్, రమేష్,తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

బాల్యమంటే మధురస్మృతుల హరివిల్లు...

- సెయింట్ పీటర్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి, నవంబర్ 14 (జనంసాక్షి): సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల చైర్మన్ ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ బాల్యం ఆనందం, అమాయకత్వం, ఉత్సాహంతో నిండిన మధురమైన జ్ఞాపకాల సమాహారమని అన్నారు. బాలలే భవిష్యత్తుకు ఆశాకిరణాలని, చదువుతోపాటు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పిల్లలను ప్రోత్సహించాలని తెలిపారు.



ప్రతి సంవత్సరం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్సాహపరుస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతా చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారుల సందడి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



జహీరాబాద్, నవంబర్ 14 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదర్శ విద్యాలయంలో నిర్వహించిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించగా, వారి నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

అనంతరం విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలో కృత్రిమ మేధస్సు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, చెత్త సేకరణ పరికరం, మొబైల్ రిమోట్ కంట్రోల్, అబాకస్, చిత్రలేఖనం, పరన నైపుణ్యాలు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ వంటి అంశాలను ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా వివిధ రకాల వంటకాలను తయారుచేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుకాణాల్లో ప్రదర్శించారు.



సమన్వయంతో ఆడితే విజయం మీ సొంతమౌతుంది

• నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి

హత్నూర, నవంబర్ 14 (జనంసాక్షి):

జట్టులోని క్రీడాకారులంతా సమన్వయంతో ఆడితే విజయం మీ సొంతమవుతుందని ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి విద్యార్థులకు సూచించారు.మండలంలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంగారెడ్డి జిల్లా 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలుర, బాలికల వాలిబాల్ క్రీడా పోటీలను శనివారం క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి వారు ప్రారంభించారు.ఉమ్మడి 10జిల్లాల నుండి 120మంది బాలురు, 120మంది బాలికలు పోటీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునిత రెడ్డి వాలీబాల్ సర్వీస్ చేసి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు.



అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయే గాకుండా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను మండలంలో నిర్వహిస్తున్నందుకు కోచ్‌లకు, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యా ర్థుల్లో మానసిక స్థైర్యం, శారీరక దృఢత్వం ఏర్పడుతుంద న్నారు. నాయకత్వ లక్షణాలు అలవడటంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థాయి క్రీడా కారులకు స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సంగీత, శ్రీహరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందర్ప, అంజాగౌడ్, యాదగిరి, ఇబ్రహీం, మహేందర్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బాలల భవిష్యత్తుకు బాల్యమే పునాది...

• చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

• వెన్నచెడు గ్రామ సర్పంచ్, గుర్రాల నవనీత, చెన్నయ్య

గండీడ్,నవంబర్14(జనంసాక్షి):

బాలల భవిష్యత్తుకు బాల్యమే బలమైన పునాది అని,నేటి చిన్నారులే రేపటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే భావి పౌరులని వెన్నచేడ్ గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వెన్నచేడ్ గ్రామపంచాయతీలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, పౌష్టికాహారం అందించడం ద్వారా వారి సమగ్ర వికాసానికి బాటలు వేయాలని సూచించారు. పిల్లలు విద్యాభ్యాసంలో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.బాల్యంలోనే విద్య, క్రమశిక్షణ,నైతిక విలువలు అలవర్చితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు.గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం జరిపించాలని, వారి విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని సూచించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా శారీరక,మానసిక ఎదుగుదలతో పాటు విద్యా సామర్థ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. పిల్లల హక్కులను పరిరక్షించడం, వారికి సమాన విద్యావకాశాలు కల్పించడం, ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరిగేలా చూడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. బాలల సంక్షేమానికి గ్రామస్థులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు, పీఏసీఎస్ డైరెక్టర్ పుష్పలత గోపాల్,వార్డు సభ్యులు మేకల సాయిలు,పులిందర్ రెడ్డి,అంగన్‌వాడీ టీచర్లు,మహిళా సంఘాల వీఓలు,ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సంగంబండ కాలువ పూడికతీత పనులు ప్రారంభం

మాగనూర్, నవంబర్ 14 (జనంసాక్షి): సంగంబండ ప్రాజెక్టు కాలువ ద్వారా పెగడబండ, అడవి సత్యారం గ్రామాల పంట పొలాలకు సాగునీరు అందించేందుకు పూడికతీత పనులు ప్రారంభించారు. మంత్రి, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలు, ఆయన సోదరుడు శేషగిరి సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గతంలో వర్షాకాలంలో పెగడబండ వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోగా, ప్రస్తుతం అక్కడి నుంచి అడవి సత్యారం వరకు వందల ఎకరాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో హిటాచీ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి ఆధ్వర్యంలో రెండు గ్రామాల ప్రజలు కలిసి కాలువ పూడికతీత పనులను ప్రారంభించారు. సాగునీటి సౌకర్యం కల్పించేందుకు సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నర్సింలు, అరుణ్ కుమార్ రెడ్డి, హుస్సేన్, గోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



లిటిల్ స్టార్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

• సివిల్ జడ్జి జనార్దన్ రెడ్డి

నారాయణపేట, నవంబర్ 14 (జనంసాక్షి): నారాయణపేట పట్టణంలోని లిటిల్ స్టార్ హైస్కూల్‌లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించగా, విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజే తలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాం డెంట్ పి. ఉమామనోహర్ గౌడ్, పాఠశాల అడ్వైజర్ న్యాయవాది పి. సతీష్ కుమార్ గౌడ్ బహుమ తులు అందజేసి అభినందించారు.




ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. ఉమామనోహర్ గౌడ్ మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్ర మాల్లోనూ పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాఠశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఇదే పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి జనార్దన్ రెడ్డి సివిల్ జడ్జిగా ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయ న సాధించిన విజయం ప్రస్తుత విద్యార్థులకు గొప్ప స్ఫూర్తి అని కొనియాడారు. అనంతరం జనార్దన్ రెడ్డిని పాఠశాల కరస్పాండెంట్, అడ్వైజర్లు, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థుల్లోని సృజనా త్మకత ను, కళాత్మక ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో డ్యాన్స్ పోటీలు నిర్వహించారు.

విద్యార్థులు తమ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలు, వైస్ ప్రిన్సిపాల్ రేణుక, ఉపాధ్యాయురాలు రేణుక, విద్యా ర్థుల తల్లిదండ్రులు తది తరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి

కల సాకారం సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ, నవంబర్ 14 (జనంసాక్షి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో ఇళ్లు లేని నిరుపేదల కల సాకారం అవుతుందని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంక టయ్య గౌడ్ అన్నారు వెల్దండ మండల కేంద్రానికి చెందిన రాములు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన సర్పంచ్ ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుం దన్నారు. అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని వెల్లడించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సొంతింటి కల సాధ్యమవుతుందన్నారు. సొంతింటి కలలు నెరవేరుస్తూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ఆకాంక్షను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను సింగల్ విండో డైరెక్టర్ కొయ్యల పుల్లయ్య వార్డు నెంబర్ సభ్యులు గుద్దేటి కిష్టాల్ మల్లేశ్వరి రంగనాథం మంజుల శ్రీనివాసులు వెంకటేష్ కొండల్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు మల్లయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హమీద్ తిరుపతి రెడ్డి మట్ట నిరంజన్ గౌడ్ యువ నాయకులు బొక్కల శ్రీనివాసులు వెంకటయ్య సాయిలు రాజు ఈదులపల్లి శ్రీనివాసులు భరత్ శేఖర్ నరసింహ శ్రీను బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతోనే ఆరోగ్యకరమైన

భవిష్యత్తు.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి!

మేరా యువ భారత్ ఆధ్వర్యంలో చిట్యాల గురుకుల పాఠశాలలో క్రీడా పోటీలు



వనపర్తి, నవంబర్ 14(జనంసాక్షి): విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో చిట్యాల గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, షాట్‌పుట్ తదితర క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'నషా ముక్త్ భారత్ - క్రీడల వైపు అడుగులు, మత్తు పదార్థాలకు దూరం' అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, గురువయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సమన్వయకర్త రాజేందర్ గౌడ్, తిరుమలేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతగా వ్యవహరించాలి: ఎస్ఐ



పాపన్నపేట, నవంబర్ 14 (జనంసాక్షి): ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని కర్షకులు, గ్రామీణ కూలీలు బాధ్యతగా వ్యవహరించాలని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. శనివారం యూసుఫ్‌పేట వద్ద రహదారిపై ధాన్యం ఆరబెడుతున్న రైతులతో ఎస్ఐ మాట్లాడారు. రహదారులు వాహనాల రాకపోకల కోసమేనని,ధాన్యం ఆరబెట్టేందుకు కాదని వివరించారు. ధాన్యం ఆరబెట్టి వాహనదారుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దన్నారు. అనువైన ప్రదేశాల్లోనే ధాన్యం ఆరబెట్టుకోవాలన్నారు.

సింగీతంలో బాల గ్రామసభ



రాయికోడు, నవంబర్ 14 (జనంసాక్షి): మండల పరిధిలోని సింగీతం గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రావణి నిరంజన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బాల గ్రామసభ నిర్వహించారు. చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దగొల్ల మహేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మాచారి, మాజీ ఎంపీటీసీ నిరంజన్, అంగన్‌వాడీ టీచర్లు,వార్డు సభ్యులు,నాయకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ కాదు.. ప్రజల సమస్యలకు సమాధానం చెప్పండి

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బీజేపీ మెదక్ జిల్లా శాఖ నిరసన



మెదక్ బ్యూరో, నవంబర్ 14 (జనంసాక్షి):
తెలంగాణ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా భారత్ సమ్మిట్ నిర్వహించడం ఏమిటని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ప్రశ్నించారు. శనివారం మెదక్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై పలు ప్రశ్నలు సంధించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ముందుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు, రైతులు, నిరుద్యోగ యువత, పేదలకు ఇచ్చిన హామీల అమలు పరిస్థితిపై రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రజాధనంతో భారీ అంతర్జాతీయ భారత్ సమ్మిట్ నిర్వహించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. భారత్ సమ్మిట్ వల్ల తెలంగాణకు కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఎన్ని పెట్టుబడులు వస్తాయి? ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తారు? ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేస్తారో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యం, భావప్రకటనా స్వేచ్ఛ గురించి మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ నాయకులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ఎందుకు అడ్డుకుంటోందని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావును హౌస్ అరెస్ట్ చేయడం, కార్యకర్తలను నిర్బంధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని, రైతుల సమస్యలు పరిష్కరించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీజేపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు లోకబోయిన లోకేష్, అల్లం మధు, సరిత, కర్రోల్ల స్వామి, కర్రె పోచయ్య, భాను ప్రసాద్, వేణు, బాబు, కిష్టయ్య, వర(ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయానికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్టు..

- **5 గ్రాముల మత్తు పదార్థం, కారు స్వాధీనం..**



పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తుపదార్థాలు

రామచంద్రపురం,నవంబర్ 14(జనంసాక్షి):
ఎండీఎంఏ మత్తు పదార్థాన్ని విక్రయించేందుకు హైదరాబాద్‌కు తీసుకొస్తున్న బెంగళూరుకు చెందిన యువకుడిని కొల్లూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. నవంబరు 13న ఓఆర్ఆర్ ఎగ్జిట్-2, గద్దర్ సర్కిల్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఏ 53 ఎంవై 1707 నంబరు గల నీలిరంగు బాలెనో కారులో ఉన్న గొసంగి వెంకటసాయి చరణ్ (27)ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద 5 గ్రాముల ఎండీఎంఏ, సెల్‌ఫోన్, కారును స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి వద్ద రూ.12 వేలకు ఎండీఎంఏ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో ఇద్దరికి విక్రయించేందుకు వచ్చినట్లు విచారణలో నిందితుడు వెల్లడించాడు. ఈ మేరకు ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. మత్తు పదార్థాల సరఫరాదారుడు, కొనుగోలుదారుల వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దాచారంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



బెజ్జంకి, నవంబర్ 14 (జనంసాక్షి):
మండలంలోని దాచారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బైరా మానస రాజేందర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, పిల్లల విద్య, ఆరోగ్యం, క్రమశిక్షణపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి అని అన్నారు.చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ చదువు, ఆటలు, క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్ నర్స్, వార్డు సభ్యులు నేతి మహేష్, రాజు, సోని, వనిత,మహేష్,రాజు,గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్,వివిధ శాఖల ఉద్యోగులు,గ్రామ పెద్దలు కొలిపా రాజు పెంటమిదివెంకయ్య,రాజయ్య,సత్తయ్య,రాజేశం,నరేష్,శ్రీనివాస్, రాజు, శ్రీకాంత్, కనుకయ్య, శ్రీనివాస్, నవీన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వంగూర్ యాదయ్య యాదవ్



మక్తల్, నవంబర్ 14 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బాలానగర్ మైనింగ్ ప్రోపరేటర్ వంగూర్ యాదయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు, క్రీడాభిమాని, రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుడు వంగూర్ యాదయ్య యాదవ్ మాట్లాడుతూ తాము గోపాల్ శిష్యుడినని, విద్యార్థి దశలోనే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొన్నానని తెలిపారు. తనకు క్రీడలంటే, క్రీడాకారులంటే విపరీతమైన అభిమానమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికితీసి రాష్ట్ర, జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు పంపేందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర బాధ్యులకు, తన గురువు బి. గోపాలంకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన జిల్లా సైక్లింగ్ అధ్యక్షుడు యాదయ్య యాదవ్‌ను బి.గోపాలం, బి.భాస్కర్, సైక్లింగ్ రైడర్స్ ఘనంగా సన్మానించి అభినందించారు.

బాలికలకు క్రీడా దుస్తుల పంపిణీ...

ఈ నెల 16, 17 తేదీలలో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ సైక్లింగ్ అకాడమీలో జరగనున్న అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ సౌత్ జోన్ జాతీయ స్థాయి ట్రాక్ సైకిల్ పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి 143 మంది, అలాగే మన నారాయణపేట జిల్లా నుండి 76 మంది బాలికలు పాల్గొనున్నారు. వీరికోసం రూ. 30 వేల విలువ చేసే క్రీడా దుస్తులను నవంబర్ 14న మక్తల్ శ్రీశ్రీ సత్యసాయి మందిరంలో నూతన అధ్యక్షుడు వి. యాదయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బి. గోపాలం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారిణులను అభినందించి జాతీయ స్థాయిలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పి.డి., పి.ఇ.టి.లు రేణుక, స్వరూప, శ్రీలత, అయ్యప్ప స్వాములు ప్రకాష్, శ్రీనివాస్, జంగయ్య మరియు సైక్లింగ్ మహిళా రైడర్స్ తదితరులు పాల్గొన్నారు.

లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



నారాయణపేట, నవంబర్14(జనంసాక్షి): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హాని హార్ట్ జాయ్ ప్లే స్కూల్ లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమాని కి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రవికుమార్ గౌడ్ అధ్యక్షత వహించి, పాఠ శాల విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా లయన్ రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు" అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యను అభ్య సించి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని బాలలకు సూచించారు. విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకో వచ్చని తెలియజేస్తూ, చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సలీం, లయన్ చక్రవర్తి, అనిల్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యా య బృందం పాల్గొన్నారు.



పేటలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

నారాయణపేట, నవంబర్ 14(జనంసాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవి, చాచా నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు ఎస్. రంగనాధన్ చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్‌లు శిల్ప, భారతి, రామ్మోహన్, సిబ్బంది మల్లికార్జున్, కృష్ణయ్య, అన్వర్, భారత్, రఘు, గోవర్ధన్, వెంకటేష్ పాఠకులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ కస్తూర్బాలో ఉత్సాహంగా బాలల దినోత్సవం



న్యాల్‌కల్, నవంబర్ 14, (జనంసాక్షి):
జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో శనివారం బాలికలు ఉత్సాహంగా, ఉల్లాసంగా కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. గురుకుల ప్రత్యేకాధికారిణి లలిత (ఎస్ ఓ) పర్యవేక్షణలో జరుపుకున్నారు. ఆరవ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం బాలికలు వేడుకలో అధిక సంఖ్యలో పాల్గొని బాలల దినోత్సవం సంబురంగా జరుపుకున్నారు.

నేటి బాలలే దేశ భవిష్యత్తు, ప్రగతికి పునాది...

దేశ భవిష్యత్తు, ప్రగతి నేటి బాల, బాలికలతోనే సాధ్యమని, ప్రతి విద్యార్థిని కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని కస్తూర్బా ప్రత్యేకాధికారిణి లలిత సూచించారు. గురుకులానికి చెందిన పలువురు బాలికలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎస్ ఓ అభినందించారు. విద్యతో పాటు వివిధ రకాల క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థిని ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి వెంకటేశ్వర
ఆలయ ఈవోగా పురంధర



కృష్ణ, నవంబర్ 14 (జనంసాక్షి):
కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామం, శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయానికి, దేవదాయ ధర్మదాయ శాఖ ఎండో మెంటల్ కమిషనర్ ఆదేశాలు మేరకు నూతన ఈవో ఇన్చార్జిగా పురందర్ శనివారం బాధ్యతలు చేపట్టారు .పురంధర ఇంతకు ముందు గద్వాల్ మేన్ టెంపుల్ జెమ్మి చేడు జములమ్మ, అడిషన్ బీచ్పల్లి ఆంజనేయస్వామి, ఆలయంలో విధులు నిర్వహించి. లక్ష్మీ వెంకటేశ్వర గుడేబల్లూర్ దేవాలయానికి ఈవో ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఉన్న ఈవో శ్యాంసుందర్ కాకర్‌లా, పాడ్ మైసమ్మ దేవాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఈవో ఇంచార్జ్ ఆయన మాట్లాడుతూ గ్రామస్థుల అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా నని అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయ కులు, వారిని శాలువాతో, ఘనంగా సన్మానించారు.

గోవింద నామస్మరణాలతో మారు మ్రోగిన ఆత్మకూర్

- ఘనంగా అంగరంగ వైభవంగా కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపు...
- పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఆత్మకూర్, నవంబర్ 14 (జనంసాక్షి):
శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో శనివారం అలంకరణ ఉత్సవం ఆభరణాలు ఊరేగింపు అంగరంగ వైభవంగా కనుల విందుగా కొనసాగింది, ఎస్బిఐ బ్యాంకులో ప్రత్యేక పూజలు చేశారు.

ఈ ఊరేగింపు కార్యక్రమంలో మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు, మండల కేంద్రం నుంచి ప్రారంభమైన ఊరేగింపు భక్తుల జయ జయ జయ ధ్వానాల మంగళ వాయిద్యా లు ఆధ్యాత్మిక సందడి మధ్య ఉత్సాహ భరితంగా సాగింది, స్వామివారి ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో ఆత్మకూరు



పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది, ఎస్బిఐ బ్యాంకు నుండి పరమేశ్వర స్వామి దేవాలయం వరకు ఊరేగింపు కొనసాగింది, ఆత్మకూరు పరమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆభరణాలను అమ్మపురంలో వెలిసిన శ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవాలయానికి తరలించారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ శివ



కుమార్ ఎస్ఐ జయన్న పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ జి నాగమణి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా, వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు, డిసిసి జిల్లా కార్యదర్శి తులసి యాదవ్, మండల అధ్యక్షులు నాగేష్, టౌన్ అధ్యక్షులు ఈర్లదిన్నె శ్రీని వాసులు , కౌన్సిలర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, బంగారు భాస్కర్, వీరేశలింగం, రియాజ్, మండ్ల రామకృష్ణ, బిజెపి నాయకులు అశ్విన్ కుమార్, వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు సర్పంచులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

ప్రతిఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

- పుస్తక పఠనంతో విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 14 (జనంసాక్షి): పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని సాధించవచ్చని, సమాజ అభ్యున్నతిలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తా యని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారోత్స వాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. గ్రంథాల యాలు కేవలం పుస్తక పఠన కేంద్రాలే కాకుండా విజ్ఞానాన్ని అందించే భాండాగారాలని పేర్కొన్నారు. పుస్తక పఠనం వల్ల ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవా లని సూచించారు.



డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనానికి ప్రాధాన్యత తగ్గలేదని, ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్ల వినియోగాన్ని తగ్గించి మంచి పుస్తకాలు చదివే అలవాటును



పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచేందుకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు దోహదపడతాయని అన్నారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, పుస్తక ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

గుడెబల్లూర్
గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షుడిగా చెరువుకట్ట రమేష



కృష్ణ, నవంబర్ 14 (జనంసాక్షి): కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా చేరువుకట్ట రమేష్‌తో, పాటు మొత్తం 20 మంది సభ్యులతో గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గుడెబల్లూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చందాపూర్ శివరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు కృష్ణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి పాటిల్ విజప్ప గౌడ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, మండల ఉపాధ్యక్షులు వాకిటి నారాయణ, డీసీసీ సభ్యు లు విజయ్ గౌడ్‌ల, సమక్షంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు, కమిటీ సభ్యులకు, నాయకులు, కార్యకర్తలు, శుభా కాంక్షలు, తెలియజేశారు.

శిక్షణ కార్యక్రమంలో ప్రశంసా పత్రం అందుకున్న ఉప్పరిపల్లి సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి

- గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ పాలనపై శిక్షణలో ప్రతిభకు గుర్తింపు

ఉప్పరిపల్లి, (జనంసాక్షి): ఉప్పునుంతల:రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఉప్పరిపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి ప్రశంసా పత్రం అందుకున్నారు.

శిక్షణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందినందుకు ఆమెకు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల ప్రగతి, ప్రజలకు



మెరుగైన సేవలు అందించడం, స్థానిక సంస్థల పాలనలో ప్రజాప్రతినిధుల బాధ్యతలు వంటి అంశాలపై నిర్వహించే శిక్షణ కార్యక్రమాలు సర్పంచులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఈ శిక్షణ ద్వారా పొందిన అనుభవం, అవగాహనను గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవడానికి అవకాశం కలుగుతుంది.

ఈ సందర్భంగా బొజ్జ గీతా అమరేందర్ రెడ్డికి ప్రశంసా పత్రం అందడం పట్ల గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ ఉప్పరిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని పలువురు ఆకాంక్షించారు.

ఆకునూరులో
గ్రామంలో బాలల దినోత్సవ వేడుకలు



చేర్యాల, నవంబర్ 14 (జనంసాక్షి): ఆకునూరు గ్రామ పంచా యతీ పరిధిలోని అంగన్‌వాడీ 1వ సెంటర్ లో బాలల దినోత్సవం (చదువుల పండుగ) వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం గ్రామ సర్పంచ్ కొమ్ము రవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులకు కథలు, పాటలు, కూరగాయలు, బొమ్మ లతో మౌలిక వాంఛలు నేర్పిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వ హించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు, పెద్దలకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, కార్యదర్శి కొయ్యడ సందీప్, వార్డు సభ్యులు , సీఆర్పీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు, చిన్నారులు హాజరయ్యారు.

ఇంటి తాళం పగలగొట్టి 10 వేల నగదు, 15 తులాల వెండి విగ్రహాలు అపహరణ



చేర్యాల, నవంబర్ 14 (జనంసాక్షి): చేర్యాల పట్టణంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధితురాలు గుండేటి బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. దీపావళి తెల్లవారి ఆమె ఇంటికి తాళం వేసి కరీంనగర్ కు వెళ్లారు. రోజూ మాదిరిగానే శనివారం ఉదయం పని మనిషి పనికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండటం గమనించి బాలమణికి ఫోన్ చేసి తెలిపింది. ఆమె వచ్చి చూసేసరికి ఇల్లు చిందరవందరగా ఉంది.ఇంట్లో ఉన్న రూ.10,000 నగదు, సుమారు 15 తులాల వెండి విగ్రహాలు చోరీకి గురైనట్లు బాధితురాలు తెలిపారు. దీనిపై చేర్యాల ఎస్ఐ గూడ అపూర్వరెడ్డి పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి



చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికల ఉన్నత పాఠశాల నూతన గదులను ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ

అమరచింత, నవంబర్ 14 (జనంసాక్షి): శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఎంపీ. డీకే అరుణమ్మ సిఎస్ఆర్ నిధుల నుండి 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గదులను ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఆరు నెలలోనే ఇది చేయడం చాలా సంతోషంగా ఉంది అని ఆమె అన్నారు. అభయ ఫౌండేషన్ ఎసెన్షియ సమస్త సుంకు బాలచందర్ సమస్త వాసుదేవరావు వారికి ధన్యవాదా లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని అప్పుడే మీ చదువుకు విలు వ క్రమశిక్షణ ప్రతి ఒక్కరు సంస్కారం అలవర్చు కోవాలి. జీవితంలో ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలి పాఠశాలలో పరి శుభ్రత పచ్చదనం పెంచాలి పాఠ శాలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. జాతీయ విద్యా విధానం 2020 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకువచ్చారు. ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు తెలంగాణలో ఈ విధానం అమలు కాబోతోంది పదవ తరగతి తర్వాత విద్యార్థులు చదువు





మానేస్తున్నారు కనుక అలా కాకుండా 12వ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించే విధంగా ఉపయోగపడుతుంది. ఇప్పటికే 18 రాష్ట్రాల్లో ఈ విధానం అమలవు తుంది అమరచింత పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నా యని చెప్పి విద్యార్థులను స్కూలు ప్రవేట్ స్కూల్‌కి వెళ్లకుండా ప్రభు త్వ స్కూళ్లకు వచ్చే విధంగా మనమందరము కృషి చేయాలని సమర్థులైన అనుభాగ్యులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉన్నారని కనుక ప్రతిఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదివే విధం గా కృషి చేయాలని అన్నారు. క్రమశిక్షణ సంస్కారం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి ఇతరుల నుంచి మంచి నిత్యం నేర్చుకోవాలి ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్ ఎం రాజు పారి పల్లి ఉష అన్న కామ భాస్కర్ తిరుమలేష్ అశోక్ కుమార్ బిజెపి ఆత్మకూర్ అశ్విని కుమార్ నాయకులు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద ఉపాధ్యాయులు ఆదాం శ్రీనివాసులు స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్
- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి



బెజ్జంకి, నవంబర్ 14 (జనంసాక్షి): మండలంలో ప్రాథమిక సహకార సంఘం,ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో కల్లేపల్లి, గుండారం, పెరుకబండ, తిమ్మాయిపల్లి, గాగిల్లా పూర్, లక్ష్మీపూర్, వడ్లూరు గ్రామా ల్లో కొనుగోలు కేంద్రాలను శనివారం పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్,ఏఎంసీ చైర్మన్ శిరీష అనిల్ ప్రారంభించారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా,ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం అందిస్తున్నటువంటి మద్దతు ధరను పొందాలి అనీ అన్నారు. రైతులకు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్,ఏఎంసీ వైస్ చైర్మన్ పర్శ సంతోష్, సర్పంచ్లు ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి,పులి రమేష్, గండికోట సురేష్,ఎర్రల జానకి రాజు, బిగుళ్ళ మోహన్, కర్రవుల స్వప్న మల్లేశం,తాళపల్లి భీమయ్య, డైరెక్టర్లు కుక్కల రాములు, రామచంద్రం,సుధాకర్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,ఇప్పిల్ల ఐలయ్య, జీల లింగం,చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,రావుల నర్సయ్య,జెల్ల ప్రభాకర్,మండల నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

కల్వకోల్‌లో

పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

- ఈ నెల 21న మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ



పెద్దకొత్తపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి): పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామ బస్టాండ్ ఆవరణలో మత్స్య కారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వీరుడు, ధైర్యసాహసాలకు ప్రతీక అయిన పండుగ సాయన్న విగ్రహాన్ని కల్వకోల్ గ్రామంలో ఏర్పాటు చేయడం గ్రామ ప్రజలకు గర్వకారణమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

పండుగ సాయన్న వీరత్వం, ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలవాలనే సంకల్పంతో మత్స్యకారుల సంఘం ఈ విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. విగ్రహం రూపంలో నిలిచేది కేవలం ఒక ప్రతిమ మాత్రమే కాదని, తరతరాలకు స్ఫూర్తినిచ్చే వీరుని చరిత్రకు ప్రతీక అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో కల్వకోల్ ఉపసర్పంచ్ గువ్వల కుర్మయ్య, సర్పంచ్ ఈదన్న, గువ్వలి జంపయ్య, మాజీ వైస్ ఎంపీపీ గువ్వలి రాముడు, మాజీ ఉపసర్పంచ్ పుట్ట రాముడు, మత్స్యకారుల సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



గద్వాల, నవంబరు 14(జనంసాక్షి): నల్లగొండలో ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న ఆల్ ఇండియా కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి పిలుపునిచ్చారు. గద్వాలలో సీఐటీయూ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. రైతులకు పంటల మద్దతు ధరల చట్టం కల్పిస్తామని, అన్నదాతల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ జాతీయ మహాసభలకు జిల్లాలోని రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ముగ్గురు ఆడపిల్లల

కుటుంబానికి అండగా గొల్ల రవి యాదవ్

- గుండెపోటుతో మృతి చెందిన వెంకటస్వామి కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సాయం



కొల్లాపూర్, నవంబర్ 14 (జనంసాక్షి): కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రెడ్డి వెంకట స్వామి (38) ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య కావేరితో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో భార్య, పిల్లలు దిక్కుతోచని స్థితిలో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వెంకటస్వామి మృతి విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సినీ పరిశ్రమకు చెందిన గొల్ల రవి యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.35 వేల ఆర్థిక సహాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సినిమా ఇండస్ట్రీ యూనియన్ తరఫున బాధిత కుటుంబానికి మరింత ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని, ముగ్గురు ఆడపిల్లల భవిష్యత్తుకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండ్ల గోపాల్, దాసరి రాజు, దాసరి నర్సింహా, గొల్ల శివ తదితరులు పాల్గొన్నారు.



నేరాల

నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన డీఎస్పీ పల్లె శ్రీనివాస్

ఉప్పునుంతల, (జనంసాక్షి): అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్ ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను, నమోదైన కేసుల వివరాలను, వాటి పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచుతూ, పెండింగ్ కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. దొంగతనాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణ కు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజ లకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధా న్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో అచ్చంపేట సీఐ ఏ.నాగరాజు, ఉప్పునుంతల ఎస్సై పుట్ట మహేష్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్గదర్శి విద్యాలయంలో

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



మాగనూర్, నవంబర్ 14 (జనంసాక్షి): మండల కేంద్రంలోని మార్గదర్శి ఉన్నత విద్యాలయంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు ప్రహ్లాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఆటలు, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మప్ప భక్తిగీతం పోస్టర్ ఆవిష్కరణ



మల్దకల్, నవంబర్ 14 (జనంసాక్షి): మల్దకల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రూపొందించిన 'మల్దకల్ తిమ్మప్ప స్వామి గోవిందా' భక్తిగీతం పోస్టర్‌ను శనివారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్, మల్దకల్ ఎస్సై శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొని పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు భక్తిగీత రూపకల్పన బృందాన్ని అభినందించారు. ఈ గీతం భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెం పొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్, హరిణ్, నరసింహ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ



మద్దకల్, నవంబర్ 14 (జనం సాక్షి): జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని వచ్చేనెల జరిగే జాతర బ్రహ్మోత్సవాలు ఏర్పాట్ల ను శనివారం గద్వాల సీఐ టంగుటూరి శీను,ఆలయ వ్యవ స్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాదరావు పరిశీలించారు.దేవరగట్టు కు నూతనంగా రోడ్డును ఏర్పాటు చేసి చుట్టూ ముండ్ల కంపలను తొలగించి రోడ్డును ఏర్పాటు చేశారు.

వచ్చేనెల 20 తేదీన వైకుంఠ ఏకాదశి సంద ర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నా డంతో ముందస్తుగా క్యూలైన్లను ఏర్పాటు చేసి ఇప్పటినుంచి ప్రణాళికను తయారు చేసుకోవాలని సిఐ దేవాలయం అధికార సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ట్రాఫిక్‌కు అంత రాయం కలగకుండా ఇప్పటినుంచి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. దేవరగట్టుకు ముఖద్వారం ఏర్పాటు చేస్తున్నడంతో అక్కడ చౌరస్తా వద్ద పురేంద్ర దాస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు మార్కింగ్ ఇవ్వడం జరిగింది.ఈ నెలాఖరులోగా పనులను పూర్తి చేసి వచ్చేనెల జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తు లకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడానికి దేవాలయం ఇప్పటినుండి పనులను మొదలు పెట్టారు.

జాతరకొచ్చే అంగళ్ళ కోసం స్థలాలలోనూ మార్కింగ్ ఇవ్వాలని గ్రామపంచాయతీ సర్పంచ్ ఆదేశించారు. సీఐ వెంట స్థానిక ఎస్సై కొండ శ్రీహరి, స్థానిక నాయకులు మా జీ సర్పంచ్ కొంకతి నరేందర్, మధు,ఉప్పరి నారాయణ, తిమ్మరాజు,కాంట్రాక్టర్ ఆరిగిద్ద రాముడు, వీరారెడ్డి, పురనాగన్న, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల గురించి
మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలి

- మార్కెట్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



చేర్యాల, నవంబర్ 14 (జనంసాక్షి): రైతుల గురించి మాట్లాడే ముందు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వాస్తవాలు తెలుసుకోవాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు.ఆకునూరు గ్రామంలో శనివారం వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. చేర్యాలలోని వాసవి కాటన్ ఇండస్ట్రీస్ లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి హాజరుకాలేని పల్లా రాజేశ్వర్ రెడ్డి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం లేదని విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు.ప్రైవేట్ కార్యక్రమాలపై చూపిస్తున్న శ్రద్ధను రైతులకు సంబంధించిన కార్యక్రమాలపైనా చూపించాలని హితవు పలికారు. రైతుల కార్యక్రమాలకు హాజరుకాకుండా రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

"శుష్కప్రియాలు – శూన్యహస్తాలు" అన్న చందంగా పల్లా వ్యవహార శైలి ఉందని, మాటలు కోటలు దాటుతున్నా చేతలు గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, చిట్యాల, ముస్త్యాల, వీరన్నపేట, చుంచనకోట, కడవేర్గు, తాడూరు, గుర్జకుంట, రాంపూర్, పాత దొమ్మాట తదితర గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ధ్వంసంపై హిందూ సంఘాల ఆగ్రహం

నర్సాపూర్‌లో భారీ నిరసన ర్యాలీ.. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్





కౌడిపల్లి నర్సాపూర్, నవంబర్ 14 (జనం సాక్షి): మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం చింతకుంట గేట్ సమీపంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారి విగ్రహం ధ్వంసమైన ఘటనపై హిందూ ధార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనను నిరసిస్తూ శనివారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన హిందూ సంఘాల నాయకులు, భక్తులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని ఘటనను ఖండించారు.ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంఘాల నాయకులు, పీఠాధిపతులు మాట్లాడుతూ... ఆలయంలో విగ్రహ ధ్వంసానికి పాల్పడిన వారిని పోలీసులు వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ధ్వంసమైన స్వామివారి విగ్రహాన్ని తిరిగి పునఃప్రతిష్ఠ చేయడంతో పాటు ఆలయాన్ని పునర్నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్, తో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు మురళీధర్ యాదవ్, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, పార్టీలకు చెందిన నాయకులు సైతం హాజరై సంఘీభావం తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నాయకులు పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆలయ పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు, సహకారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విశ్వకర్మ శారద పీఠాధిపతి చంద్రమౌళీశ్వర స్వామి, ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజి నరసింహ చారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం, ఉపాధ్యక్షురాలు మంజుల, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి చారి, రాష్ట్ర నాయకులు హనుమాన్ లు, రామచంద్రపురం రామ్మోహన్ చారి, నర్సాపూర్ సంఘ నాయకులు నరసింహ చారి, కృపాచారి, నరేందర్ చారి, ప్రవీణ్ చారి, సదానంద చారి, కాళిదాచారి, దయానంద్ చారి, మురళి చారి, వెంకటేష్ చారి, లింగం చారి తదితరులు పాల్గొన్నారు.అలాగే గజ్వేల్, సంగారెడ్డి, మెదక్, కొల్చారం ప్రాంతాలకు చెందిన విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

సమరయోధుడు దొడ్డి కొమురయ్య 108వ జయంతి వేడుకలు

- హాజరైన చేర్యాల మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి



చేర్యాల, నవంబర్ 14 (జనంసాక్షి): స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డి కొమురయ్య 108వ జయంతి వేడుకలు శనివారం చేర్యాల పట్టణంలోని అంగడి బజార్‌లో గల శిలాఫలకం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా వడ్లోజు శంకరాచారి వ్యవహరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీర యోధుడు దొడ్డి కొమురయ్య అని, నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆయన సేవలను గుర్తించి తామ్రపత్రం ప్రదానం చేసి, చేర్యాల మండలం కమలాయపల్లిలో 10 ఎకరాల భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. సమానత్వం, గౌరవం, అందరికీ చదువు కోసం పోరాడిన యోధుడని కొనియాడారు.దొడ్డి కొమురయ్య కుమారులు దేశ సేవలో ఆర్మీలో పనిచేయడం తండ్రి వారసత్వాన్ని నిలబెట్టడమేనని అన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత సాహసానికి ప్రతీక దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ కల్చరల్ సోదరులు దరువు అంజన్న మాట్లాడుతూ.. పల్లె గ్రామానికి చెందిన కొమురయ్య లాంటి వీర యోధులు ఈ ప్రాంతానికి గౌరవ కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ బోయిని శ్రీనివాస్, ఆత్మా కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి, కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షుడు మంజె మల్లేశం, మద్దూరు మండల అధ్యక్షుడు మారెళ్ల భాస్కర్ రెడ్డి, కన్వీనర్ ఏడుకొండలు, కార్యదర్శి కొలుపుల రాజేష్, మాజీ కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, ముస్త్యాల తార యాదగిరి, సింగపాక బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌పై బీజేపీ నిరసన.. రాజీవ్ చౌక్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

- ఆరు గ్యారెంటీల అమలును పక్కనపెట్టి రాజకీయ విమర్శలా? - బీజేపీ నేతలు

వనపర్తి, నవంబర్ 14 (జనం సాక్షి): హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు నిరసనగా వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో బీజేపీ నాయకులు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ భారత్ సమ్మిట్ వేదికగా దేశ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రధాని నరేంద్ర మోదీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ దేశ అభివృద్ధిని తక్కువ చేసి చూపిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. హామీల అమలుపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ఇతర రాజకీయ అంశాలను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తోందని అన్నారు.

రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని బీజేపీ నాయకులు విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలపై ఆరోపణలు





చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమంపై కాంగ్రెస్ నాయకత్వం దృష్టి సారించాలని సూచించారు.

ఈ నిరసన కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వరణాసి కల్పన, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, దాసరాజు ప్రవీణ్, సరోజ, నక్క మహేష్, బత్తిని మధుసూదన్, కొండోజి గోపీనాథ్, గంధం ప్రవీణ్, అరవింద్, కవిత, తిరుపతి యాదవ్, పవన్, నవీన్ సాగర్, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16న కలెక్టరేట్‌లో పిల్లల ప్రత్యేక ప్రజావాణి: జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



• బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 14 (జనంసాక్షి): బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 16వ తేదీ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో పిల్లల కోసం ప్రత్యేకంగా బాలల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బాలల హక్కులపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగే సాధారణ ప్రజావాణి ప్రాంగణంలోనే పిల్లల కోసం ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

ఈ ప్రత్యేక ప్రజావాణి ద్వారా పిల్లలు తమకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వినతిపత్రాలు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాలల రక్షణ, ప్రాథమిక సౌకర్యాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పథకాల ద్వారా అందాల్సిన ప్రయోజనాలు తదితర అంశాలపై తమ సమస్యలను తెలియజేయవచ్చన్నారు. బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పిల్లలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వ శాఖలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. పిల్లలు నిర్భయంగా తమ సమస్యలను అధికారులకు తెలియజేసేందుకు ఈ ప్రత్యేక వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కావున జిల్లాలోని పిల్లలు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాలల హక్కులకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కోరారు.

హైకోర్టు న్యాయమూర్తి

జస్టిస్ పుల్లా కార్తీక్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



మహబూబ్‌నగర్ బ్యూరో నవంబర్ 14(జనంసాక్షి): తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్‌కు మొక్కను అందజేసి ఆహ్వానం పలికారు. అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమర్పించిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు.

అంతకుముందు జస్టిస్ పుల్లా కార్తీక్ మన్యంకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గద్వాల జిల్లాకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయశాఖ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపి అరుణ



నారాయణపేట నవంబర్ 14(జనంసాక్షి): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు ఎంపి డి కే అరుణ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఆఫీసులో ఆమె మరికల్ నారాయణపేట,పెద్దపోర్ల కు చెందిన అయిదు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.పెద్దపార్ల కు చెందిన బోయిన్ పల్లి హన్మంతు కు 48 వెలు,నారాయణపేట పళ్లకు చెందిన అశోక్ కు 13 వెలు,కమలాబాయి కి 9 వెలు,మరికల్ కు చెందిన కుర్వ నర్సమ్మ కు 28 వెలు,మరికల్ కు చెందిన అనూషకు 28 వేల సి ఎం రిలీఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపి అరుణ మాట్లాడుతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాకుల శ్రీనివాసులు, కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ మాట్లాడుతు పేదల ఆరోగ్యం కోసం సి ఎన్ రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు అందజేసిన ఎంపి అరుణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19న గద్దర్ విగ్రహావిష్కరణ భారీ సంఖ్యలో పాల్గొనండి : ఎత్తం కృష్ణయ్య



వీపనగండ్ల, నవంబర్ 15 (జనంసాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఈనెల 19న నిర్వహించనున్న ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా ఉద్యమ నాయకుడు ఎత్తం కృష్ణయ్య అన్నారు.ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎత్తం కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజా గాయకుడు, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిప్రదాత గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ గుమ్మడి వెన్నెల గద్దర్,రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రజా గాయకుడు కామ్రేడ్ సంజీవ్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసిం, గద్దర్ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ శర్మ తదితర ప్రముఖులు పాల్గొంటారని వెల్లడించారు.గద్దర్ ఆశయాలు,ప్రజా ఉద్యమ స్ఫూర్తిని చాటిచెప్పే ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు, యువత, ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సత్య చోదక్ సమత సమాజ్ సంఘం నాయకులు శ్రీనివాసులు, స్థానిక ఉపసర్పంచ్ బాలపీర్, వార్డు మెంబర్ పెబ్బేటి మహేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ, దయ్యపు వెంకటేష్,నాయకులు ముంత మల్లయ్య యాదవ్,ఎత్తం బాలస్వామి, వెంకట్ రెడ్డి, ఆశన్న, కావలి మహేష్, సంగ్యం వెంకటయ్య, వైయస్ వెంకటయ్య, క్యాతం కురుమయ్య,వేటూరి కురుమయ్య, డిజె శివ, కృష్ణ,మీసాల వీరస్వామి, గడ్డల అంజి, బెల్లం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వరిగుంతంలో ఉచిత వైద్య శిబిరం

• కార్వేడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహణ



కొల్చారం, నవంబర్ 14 (జనంసాక్షి): మండలంలోని వరిగుంతం గ్రామంలో కార్వేడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పనిచేస్తున్న సహన సంస్థ ఆధ్వర్యంలో, సర్పంచ్ పుట్టగళ్ల మోహన్ సహకారంతో మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి వైద్య సేవలు అందించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ మోహన్ అన్నారు. బాల కార్మికులు లేని ఆదర్శ గ్రామాల నిర్మాణానికి ప్రజల సహకారంతో కృషి చేస్తున్నామని సహన సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాంచ వీరేశం, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, వైద్యులు డాక్టర్ తమన్నా, పుట్టగళ్ల సురేష్, సంస్థ ప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం



గుమ్మడిదల, నవంబర్ 14 (జనంసాక్షి): కార్తీక మాస పవిత్ర శనివారం సందర్భంగా గుమ్మడిదలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నివాసంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, స్వామివారి నామస్మరణల మధ్య ప్రత్యేక పూజలు జరిగాయి. గోవర్ధన్ రెడ్డి, ఆయన సతీమణి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిమ్ముల సంధ్య దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేదల ప్రభుత్వం: సుహాసిని రెడ్డి



శివ్వంపేట, నవంబర్ 14(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆమె శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై, లబ్ధిదారులు కలిసి కొత్త ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



సంగుసూర్, నవంబర్ 14 (జనంసాక్షి): పాలమాకుల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు డ్రాయింగ్, కలరింగ్, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ వర్గీస్, డైరెక్టర్ పబ్బోజు సత్యనారాయణ, టోజిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చేర్యాల, నవంబర్ 14 (జనంసాక్షి): 11వ అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం నిర్వహించారు. చిన్నారులు నాయకుల వేషధారణలు, నృత్యాలతో అలరించారు. కౌన్సిలర్ నిమ్మ సుప్రజ చాక్లెట్లు, బిస్కెట్లు, క్రేయాన్స్ పంపిణీ చేశారు. టీచర్ కృష్ణవేణి, తల్లులు పాల్గొన్నారు.



చిన్న శంకరంపేట, నవంబర్ 14 (జనంసాక్షి): గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ బండారు నాగభూషణం అధ్యక్షతన బాలల దినోత్సవం నిర్వహించారు. బాలల హక్కులు, బాధ్యతలు, విద్య ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులు వివరించారు. ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కొల్చారం, నవంబర్ 14 (జనంసాక్షి): బీసీ బాలుర హాస్టల్‌లో సర్పంచ్ దేవన్నగారి శేఖర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు అరటిపండ్లు పంపిణీ చేసి, లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.